

# మనం

చిత్తూరు | తిరుపతి

గురువారం 26, జూన్ 2025

4 పేజీలు




# మామిడి రైతులకు న్యాయం చేయడమే ధ్యేయం

**రాష్ట్ర ఉద్యానవన శాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు**

**85 వేల మెట్రిక్ టన్నుల మామిడికాయలను వివిధ ప్రాసెసింగ్ యూనిట్ల పంపడం జరిగింది**

**ప్రతి రాంపు వద్ద ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారి, నియమించడం జరిగింది**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**





గంగాధర్ నెల్లూరు, జూన్ 25:మామిడి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు, మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని గంగాధర నెల్లూరులోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ, గుడిపాల మండలంలో ఫుడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గుజ్జు పరిశ్రమ, చిత్తూరు అర్బన్ పరిధిలో శ్రీరామ్ ఫుడ్ గుజ్జు పరిశ్రమను పరిశీలించారు అక్కడ రైతులకు, అధికారులకు, పలు సూచనలు జారీ చేశారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఆయా గుజ్జు పరిశ్రమల వద్ద రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తోతాపురి రకం మామిడి చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గంగాధర్ నెల్లూరులోని జైన్ పరిశ్రమ వద్ద పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఈ రోజు స్టేట్ లెవల్ నుంచి రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు గారు రావడం జరిగింది. మామిడికాయలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ఆన్లైన్ ద్వారా సంబంధించిన అధికారులుపరిశీలించుచున్నారు. మామిడికాయ కొనుగోలు ధరలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉన్నదని తెలిపారుఈరోజు జైన్ ఫ్యాక్టరీని చూస్తే యూనిట్ 1కి 600 మెట్రిక్ టన్నులు, యూనిట్ 2కి 600 మెట్రిక్ టన్నులు చూస్తున్నారు. సుమారుగా 200 ట్రాక్టర్స్ ప్రతిరోజు లోపలికి వెళ్లి రావడం జరుగుతుంది. రైతులకు టోకెన్ ఇచ్చి పంపిస్తున్నా%శీ%. సుమారుగా జిల్లాలో చూస్తే 35% నుండి 40 శాతం హార్వెస్ట్ చేయడం జరుగుతోంది. ఈ నెల ఆఖరి కంతా 50 శాతం హార్వెస్ చేయడం జరుగుతోంది. మరియు జూలై మొదటి వారం తర్వాత 60% అయిన తర్వాత కొద్దిగా లోడ్లు తగ్గుతుందని, ఈ సంవత్సరం కొన్ని సమస్యలు తలెత్తడం జరిగింది, ఈ సమస్యలు అన్ని జిల్లాల్లో తలెత్తడం జరిగింది. మన జిల్లానే కాకుండా తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రతిచోట చూస్తే రెండు టన్నులు, మూడు టన్నులు వస్తే ఈసారి ఐదు టన్నులు రావడం వల్ల అది కాకుండా పాత టన్నులు కూడా ముందుకు సాగకపోగా పాత స్టాక్ కూడా అలాగే ఉంది, బంపర్ స్టాక్ వచ్చిందని కృష్ణగిరి, శ్రీనివాసపురం ప్రతి మార్కెట్లో ఈ సమస్యలు ఉన్నవి. కొనడం కోసం మనుషులు తక్కువ ఉన్నారు. అమ్మడం కోసం మనుషులు ఎక్కువమంది ఉన్నారని, డిమాండ్ సప్లై గ్యాప్ వల్ల ఈ సమస్యలు అన్ని ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని, ఆ మొత్తాలను రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు. ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి వినించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నామని, స్టాక్ నిల్వలకు అనుగుణంగా పంటలను తీసుకోచ్చే విషయంలో సమయపాలన పాటించాలన్నారు. వాళ్ళ ఆధార్ అకౌంట్ నెంబర్లు కూడా నమోదు చేస్తున్నామన్నారు. 500 టన్నుల ఫ్యాక్టరీ కెపాసి ఉంటే ఈరోజు చూస్తే 1500 టన్నులు రావడం జరుగుతోంది. ఇక్కడ తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్ఐలు, సిఐలు, స్పెషల్ అధికారులు కూడా విజిట్ చేస్తూ కంట్రోల్ చేస్తున్నారు. టోకెన్ పద్ధతి విధానంను పక్కగా అమలు చేస్తున్నాం. ఇంకా ఒక పది రోజులు ఇలా ఉండొచ్చు తర్వాత అన్ని సమస్యలను తగ్గిపోతాయని జిల్లా కలెక్టర్ తెలిపారుతోతాపురి రకం మామిడి చిట్టచివరి కాయ అమ్మే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందిప్రభుత్వం అందించే 04 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దు తెలిపారు. మామిడికాయ గుజ్జు పరిశ్రమలను పరిశీలించి రైతులతో మాట్లాడారు

## హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనాదారులపై

# కొరడా ఝుళిపించిన పోలీసులు

**రవాణా, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు**

**అలిపిరి వద్ద హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు 80 వేలు జరిమానా**

**హెల్మెట్ భారం కాదు బాధ్యత**

**తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్**



తిరుమల,జూన్ 25,మనం న్యూస్:తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం తిరుమల నుండి తిరుపతి వచ్చే ఘాట్ రోడ్డు లోని అలిపిరి వద్ద ద్విచక్ర వాహనదారుల వాహనాలను రవాణా, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టడం జరిగింది. ఈ వాహనాల తనిఖీలలో కొంతమంది ద్విచక్రవాహన దారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడాన్ని పోలీసులు గుర్తించారు అలాగే కొంతమంది వాహనదారుల దగ్గర డ్రైవింగ్ లైసెన్స్ మరియు సరైన ధృవ పత్రాలు లేకపోవడంతో అటువంటి వాహనదారులను గుర్తించి వారికి రూ. 80 వేలు జరిమానాగా విధించారు. అనంతరం వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారుల వ్యక్తిగత భద్రతా దృష్ట్యా ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని తిరుమల, తిరుపతి ఘాట్ రోడ్డులో ద్విచక్రవాహన దారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ప్రయాణం సమయంలో ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే అటువంటి సమయంలో హెల్మెట్ మనకు మనపై ఆధారపడిన కుటుంబాలకు ప్రాణాదరణగా మారుతుందని తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ తెలియజేశారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, ఆంజనేయ వర్మ, తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వినతులపై దృష్టి సారించండి

**మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్**









తిరుపతి కలెక్టరేట్, జూన్ 25 (మనం న్యూస్) ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పెండింగ్ వినతులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులతో డిఆర్ఓ నరసింహులుతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న ఆర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి అర్జీని నిర్ణీత గడువు లో పరిష్కరించాలని తెలిపారు. ప్రతి అర్జీ దారుల నుండి నేరుగా ప్రభుత్వం ఫీడ్బ్యాక్ ను సేకరిస్తోందని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గమనించి చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలన్నారు. గురువారం రాష్ట్రస్థాయిలో మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారని, జిల్లాలో కూడా అన్ని మండల, కేంద్రాల్లో ర్యాలీలను నిర్వహించాలన్నారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు, మండల కేంద్ర ఎంపీడీవోలు స్థానిక ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం 04.30 నుండి 05.30 గంటల వరకు నిర్వహించాలన్నారు. ఈ ర్యాలీలో పదవ,ఇంటర్మీడియట్, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, డిఆర్డిఏ,ఎక్సైజ్, ఆరోగ్య శాఖల సిబ్బంది, మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎస్సై, సీఐలు, సిడిపివోలు, వెలుగు సీసీలు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, ఎంఈఓ లు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో హాజరైన వారితో సంబంధిత ప్రతిజ్ఞను కూడా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ డీఎంహెచ్ఓగా డా. శైలజ

**టిబి. ముక్త్ భారత్ అభియాన్ ను విజయంతం చేద్దాం**

**అడిషనల్ డిఎంఎచ్ఓ డా. శైలజ**



తిరుపతి కలెక్టరేట్, జూన్ 25 (మనం న్యూస్) టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమమును విజయవంతం చేద్దామని ఆడిషనల్ డిఎంఎచ్ఓ డా.శైలజ అన్నారు. బుధవారం సాధారణ బదిలలో భాగముగా అన్నమయ్య జిల్లా నుంచి తిరుపతికి ఆడిషనల్ డిఎంఎచ్ఓగా బాధ్యతలు చేపట్టిన డా. శైలజ తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె జిల్లా క్షయ నివారణ ఉద్యోగులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో టిబి, లేప్రసి, ఎయిడ్స్ నివారణకు తన వంతు కృషి చేస్తానని, తిరుపతి జిల్లాను అన్ని ఇండికేటర్ లలో నిర్దేశించిన లక్ష్యాలను 100% సాధించడానికి కృషి చేయడం జరుగుతుందని, ఇందుకు పాత్రికేయల సహకారం అందివ్వాలని కోరారు. టిబి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిబి ముక్త్ భారత్ అభియాన్ టిబి ఇంటెన్సిఫైడ్ కార్యక్రమం జూన్ నెల నుండి జిల్లాలో అన్ని ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతంలో టిబి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్ఐవి పాజిటివ్ వారిని, బిఎమ్ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారిలో రెండువారాల మించి దగ్గు ఉన్న, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉన్న, రాత్రి జ్వరం, రాత్రి పూట చెమటలు, ఆకలి మందగించడం, ఛాతీ నొప్పి, మెడలో వాపు, గళ్లలో రక్తం పడడం వంటి లక్షణాలలో ఏ ఒక్క లక్షణం ఉన్నా వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. చికిత్స సమయంలో రోగి ఖాతాలో 1000/-జమ చేయడం జరుగు తుందన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగు తుందన్నారు. ఒకవేళ గళ్ళలో టిబి నిర్ధారణ కాకపోతే ఉచితంగా ఎక్స్ రే తీపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం తిరుపతి క్షయ నివారణ ఉద్యోగులు లోకేష్, మురళీ, మొహిద్దిన్, దేవరాజులు, సుకన్య, సౌజన్య, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## శివయ్య దర్శించిన గూగుల్ వైస్ చైర్మన్

శ్రీకాళహస్తి జూన్ 25 మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లలో గూగుల్ వైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ బుధవారం దర్శించుకున్నారు వీరికి శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దగ్గరుండి దర్శన ఏర్పాటు చేయించారు అలాగే ఆలయం యొక్క విశిష్టత వారికి తెలియజేశారు దర్శనానంతరం దక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులతో ఆశీర్వచనం పలికి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ్ కుమార్ నాయుడు రంగనేని చెంచయ్య నాయుడు కాసరం రమేష్ ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ తహసీల్దార్ గా వి.సురేష్ బాబు




తిరుపతి, జూన్ 25 (మనం న్యూస్) తిరుపతి అర్బన్ తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి.సురేష్ బాబు తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ని తిరుపతి కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. రేణిగుంట తహసీల్దార్ గా పనిచేసిన ఆయన సాధారణ బదిలీపై తిరుపతి అర్బన్ కు వచ్చారు.





## బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన వీడ్కోలు.

కలికిరి జూన్ 25 మనం న్యూస్ : కలికిరి పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు బుధవారం ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ వి.జీ.ఎస్ నటరాజన్ అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. బదిలీ ఐన ప్రధాన ఉపాధ్యాయురాలు ఎం.శారద ఉపాధ్యాయులు లోకేశ్వరి ఖాదర్ వలీ, జై కుమారి, భారతి, పల్లవి, పిటి మాస్టర్ ఆర్ముగం,తిలక్ లకు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.పాఠశాలకు అభివృద్ధి కి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీ అయిన వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి స్కూలుకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యా కమిటీ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కేరళ రాష్ట్ర పార్టీ కో - ఇంచార్జ్ అపరాజిత సారంగి కి స్వాగతం పలికిన కోలా ఆనంద్.

శ్రీకాళహస్తి, జూన్ 25,మనం న్యూస్:ఎంపీ, కేరళ రాష్ట్ర బీజేపీ కో - ఇంచార్జీ అపరాజిత సారంగి కి రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కోలా ఆనంద్ స్వాగతం పలికారు. బుధవారం తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఆమెకు స్వాగతం పలికారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, తిరుపతిలో జరగనున్న మేధావుల సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన అపరాజిత సారంగి కి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయ%శీ% లో భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తో కలిసి ఆత్మీయ స్వాగతం తెలియజేసి, అనంతరం శ్రీకాళహస్తి కలంకారి వస్త్రంతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు.

## జగన్ కలిసిన ఎమ్మెల్సీ సిపాయి



శ్రీకాళహస్తి జూన్ 25 మనం న్యూస్:రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం చిత్తూరు తిరుపతి ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షులు జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో మీరు పాల్గొన్నారు

## మేముసైతం.. చెవిరెడ్డి కోసం

# అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలు

**నల్ల జెండాలతో నిరసన తెలిపిన పార్టీ శ్రేణులు**

**అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్న నేతలు**



పాకాల, జూన్ 25,మనం న్యూస్:"మేముసైతం చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తున్నాం.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.. అందులో భాగమే చెవిరెడ్డిని లిక్కర్ స్కాం కేసులో ఇరికించడం.. ఆయననే కాదు.. ఆయన బిడ్డను కూడా అందులో కలపడం దుర్మార్గం.. ఇంతకన్నా నీచమైన పని మరొకటి ఉండదు.. అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం కూలిపోక తప్పదు.. చెవిరెడ్డిని, ఆయన బిడ్డను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపాలని పన్నుతున్న కుట్రలు చాలా కాలం నిలబడవు.. చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం.. రెట్టింపు ఉత్సాహంతో పార్టీని ముందుకు నడిపిస్తాం.. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుని మీ కథ తేలుస్తామని హెచ్చరిస్తున్నాం.." అంటూ వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

పాకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు మీరు రాసిన రాజ్యాంగం మరుగునపెట్టి వారు తెచ్చుకున్న రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అమాయకులను జైలు పాలు చేస్తున్నారు.. కూటమి పెద్దల కళ్లు తెరపించడానికి మీరు మళ్లీ పుట్టాలి అంటూ అంబేద్కర్ విగ్రహం ముందు మొరపెట్టుకున్నారు. అంతకు ముందు పార్టీ జెండాలతో పాటు నల్ల జెండాలను చేత బట్టుకున్న పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ, చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొంత దూరం ర్యాలీ చేశారు. అనంతరం పలువురు పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి ప్రజలు అందరికీ చెవిరెడ్డి ఏమిటి..? ఆయన కుటుంబ పరిస్థితులు ఏమిటి..? ఆయన ప్రజలకు చేసిన సేవలు ఎంత..? అన్న విషయాలు తెలుసనన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబంపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతోందని, ఇప్పుడు తప్పుడు కేసులు పెడుతున్న అధికారులు, పెట్టిస్తున్న నాయకులు భవిష్యత్తులో అంతకు అంత అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించి ప్రతిపక్షం లేకుండా చేయడానికి అన్ని రకాల కుట్రలు చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. చెవిరెడ్డి వంటి ప్రజల మనిషిని జైలు పాలు చేసిన వీరికి పాలించే అర్హత లేదన్నారు. పోలీసులు కూడా కూటమి పెద్దలు చెప్పినట్టల్లా ఆడుతున్నారని, చట్టాన్ని న్యాయాన్ని పరిరక్షించడం ఎప్పుడో మరచిపోయారన్నారు. గత ఏడాది కాలంగా ఏపీలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. నారా లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుండటం వల్ల ప్రజాస్వామ్యం కనబడకుండా పోయిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం, చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో నుంచి త్వరగా బయటకు తీసుకురావడం కోసం నిరతరం పోరాడుతామన్నారు. కూటమి ప్రభుత్వం చెవిరెడ్డికి, ఆయన కుటుంబానికి చేసిన ద్రోహాన్ని చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తెలియపరుస్తామన్నారు. చెవిరెడ్డి కుటుంబానికి తాము తోడుగా నిలబడతామని, తప్పులు చేస్తున్న పోలీసులు సైతం ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. చెవిరెడ్డికి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డికి సంబంధం లేని కేసుల్లో అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఈ నిరసన ర్యాలీలో చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## ఫలించిన రామచంద్ర యాదవ్ పోరాటం...

# మామిడి మద్దతు ధర పెంచిన ప్రభుత్వం

**మామిడి పంటకు మద్దతు ధర ఇవ్వాలంటూ నిరసన**

**ఇలాంటి ప్రభుత్వం, ప్రతిపక్షం ఉండడం దౌర్భాగ్యం అంటూ ఆగ్రహం**

**బీసీవై పార్టీ పోరాటంతో ఆఘమేఘాల మీద స్పందించిన ప్రభుత్వం**

**కేజీ మామిడికి రు. 2 అదనంగా పెంచుతూ నిర్ణయం**

**రామచంద్ర యాదవ్‌తో ఫోన్లో మాట్లాడిన కలెక్టర్**





రైతుల పక్షాన బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ చేసిన పోరాటానికి కూటమి ప్రభుత్వం కదిలివచ్చింది. మామడి పంటకు మద్దతు ధర పెంచుతూ తక్షణ నిర్ణయం తీసుకుంది. చిత్తూరు జిల్లాలో బుధవారం మామిడి పంట కొనుగోలు చేసే కేంద్రాల వద్దకు వెళ్లిన రామచంద్ర యాదవ్ రైతుల పక్షాన పోరాటానికి పిలుపు ఇవ్వడంతో కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించింది. మామిడి పంటకు కేజీ రు. 2 పెంచుతున్నామని జిల్లా కలెక్టర్ రామచంద్ర యాదవ్‌తో ఫోన్లో మాట్లాడారు. ఇప్పుడిస్తోన్న కేజీ రు. 4కు అదనంగా రు. 2 పెంచి కేజీ మామిడి ధర రు. 6 గా నిర్ణయించారు. దీనిని రామచంద్ర యాదవ్ సూచన మేరకు భవిష్యత్తులో కేజీ ధర రు. 14 చేసేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అని చెప్పుకునే రైతు .. దేశానికి అన్నం పెట్టే రైతు ఈరోజు తాను పండించిన పంటకు మద్దతు ధర లేక రోడ్ల మీదకు వచ్చేసిన దుస్థితి నెలకొందన్నారు. పండ్లు అన్నింటికి రారాజు అని చెప్పుకునే మామిడి పంట పండించిన రైతు ఈ రోజు పంట అమ్ముకోలేని నిస్సహాయ స్థితికి వచ్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. యేడాది పాటు పంటను అపురూపంగా కాపాడుకుని .. పంట చేతికి వచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేక... ప్రభుత్వ సహకారం లేక రోడ్లమీదకు వచ్చి నిలబడే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వానికి రైతులకు న్యాయం చేసి.. వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్న చిత్తశుద్ధి లేదని.. ఇదే చిత్తూరు జిల్లాలో గతంలో చెరకు పంటకు గిట్టుబాటు ధర లేక నాడు చెరకు రైతులు ఎంతో నష్టపోయారని రామచంద్ర యాదవ్ తెలిపారు. జిల్లాలో ఒకప్పుడు మామిడి తోటలు ఉన్న రైతు అంటే ఎంతో గొప్పగా ఉండేదని.. నేడు అదే రైతు తమ పంట అమ్ముకోలేని స్థితికి వచ్చేశాడని.. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రోజు మామిడి పంటకు మద్దతు ధర కోసం పోరాడాల్సిన ప్రతిపక్ష నేత... రోడ్లమీదకి వెళ్లి చంపుతా.. నరుకుతా అన్న కామెంట్లు చేస్తూ జనాలను చంపుతున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో ఇలాంటి ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఉండడం మన దౌర్భాగ్యం అని రామచంద్ర యాదవ్ మండిపడ్డారు. మామిడికి ప్రధానంగా కేజీకి రు. 15 మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రు. 15 మద్దతు ధరతో పాటు మామిడి రైతులకు మ్యాంగో బోర్డు ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలన్నారు. ఇక స్థానిక రైతుల నుంచే మామిడి పంట ముందుగా కొనుగోలు చేయాలని కోరారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన పంటకు రైతులకు ఎలాంటి బిల్లులు ఇవ్వలేదని... వెంటనే ఈ బిల్లులు క్లీయర్ చేయాలని ఆయన కోరగా అందుకు కలెక్టర్ అంగీకరించారు. ఈ హామీలు వెంటనే నెరవేర్చకపోతే మామిడి రైతుల తరపున బీసీవై పార్టీ ఉద్యమం తీవ్రతరం చేస్తుందని రామచంద్ర యాదవ్ హెచ్చరించారు.

---

# జిల్లా కలెక్టర్ని కలిసిన యాదమరి మండల జనసేన అధ్యక్షులు కుమార్




బంగారుపాళ్యం యాదమరి., జూన్ 25 : మనం న్యూస్ పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండల జనసేన అధ్యక్షులు కుమార్ ఈరోజు చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ సుమిత్ కుమార్ ఐఏఎస్ ని కలవడం జరిగింది. యాదమరి మండలం పరిధిలోని సిద్ధారెడ్డి పల్లి గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాల గురించి పలు అంశాలు ప్రస్తావిస్తూ, ప్రైమరీ పాఠశాలని తరలించవద్దని కోరారు, ఆ గ్రామంలో ఉన్న ఆదర్శ గ్రామ సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు,పాఠశాలని మరియు గ్రామాన్ని కొన్ని సంవత్సరాల నుంచి వివిధ రూపాల్లో అభివృద్ధి చేసిన అంశాలు కలెక్టర్ తో చర్చించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన గౌరవ జిల్లా కలెక్టర్ అతి త్వరలో డీఈవో ఆ స్కూల్ని సందర్శించి తగిన విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సమయానుకూలంగా జిల్లా కలెక్టర్ కూడా ఆ పాఠశాలను, గ్రామాన్ని సందర్శిస్తానని తెలిపారు. ఆదర్శ గ్రామ సాధన సమితి చేస్తున్న కార్యక్రమాల్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి యువత అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు ఎం.మహేష్ స్వేరో,ప్రభాకర్, యువరాజ్ స్వేరో, అజిత్ శ్రీరాముల పాల్గొన్నారు.

---

# నేటి నుంచి స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

**30 నుంచి నిరవధిక సమ్మెకు నిర్ణయం**



తిరుపతి జూన్ 25 మనం న్యూస్ : స్విమ్స్ యాజమాన్యం తమ పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నేటి నుంచి (గురువారం నాటి ఉదయం) రిలే నిరాహార దీక్షలు, 28న జరిగే చర్చలలో సమస్యలు పరిష్కారం కాకుంటే ఎమర్జెన్సీ విధులు మినహా మిగిలిన అన్ని పనులు చేపట్టకుండా నిరవధిక సమ్మెకు సన్నద్ధం కావాలని స్విమ్స్ ఉద్యోగ కార్మిక సంఘాల సర్వసభ్య సమావేశం నిర్ణయించింది.

బుధవారం నాటి ఉదయం స్విమ్స్ ఆసుపత్రి లో జరిగిన సమావేశానికి యూనియన్ అధ్యక్షులు సూరిబాబు అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి మారి ముత్తు తదితరులు ఆందోళన ప్రతిపాదనలను సభ్యుల ముందు ఉంచారు. ప్రతిపాదనను కార్మికులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కందారపు మురళి ప్రసంగిస్తూ ఏడాదిన్నర కాలంగా కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని పలుమార్లు యాజమాన్యం ఒప్పందాలను కుదుర్చుకున్నా అమలు చేయడం లేదని, టీటీడీ, స్విమ్స్ యాజమాన్యాలు కార్మికుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం దారుణమని అన్నారు.

కొందరినీ కాంట్రాక్ట్ కార్మికులుగా మరికొందరిని కార్పొరేషన్ ఉద్యోగులుగా వివక్ష చూపుతున్నారని, అందరినీ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరామని, మూడో తరగతి ఉద్యోగులందరికీ వేతనాలు పెంచి, వార్డుబాయ్ లకి మాత్రం వేతనాలు పెంచలేదని కారణం వారి హోదాలో శానిటేషన్ అని పేర్కొనడమేనని చెబుతున్నారని, ఇది ఎంతవరకు సమంజసమని తాము ప్రశ్నిస్తే వారం రోజుల్లో సరిదిద్ది వేతనాలు పెంచుతామని ఏడాది కిందట చెప్పారని, నేటికీ అమలు చేయకపోతే సామాన్యుడైన పేద కార్మికుడు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. సమ్మె నోటీసు ఇచ్చిన తరువాత ఈనెల 18వ తేదీ నుంచి సమ్మెకు వెళ్లాల్సి ఉండగా రోగుల ప్రయోజనాలు దృష్ట్యా%ౌ% వారి ప్రాణాలకు ఇబ్బంది కలుగకూడదని మరో వారం పాటు యాజమాన్యం సమయం కోరితే కార్మిక శాఖ అధికారుల సమక్షంలో అంగీకరించామని %ౌ% వారం తరువాత కూడా అదే పరిస్థితి నెలకొందని అనివార్యమైన పరిస్థితులలో తాము ఆందోళనకి వెళ్లాల్సి వస్తుందని ఆయన వివరించారు.

తాజాగా కూడా కార్మికులు విధులు బహిష్కరించడం లేదని విధులు నిర్వహిస్తూనే రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తారని, 29వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని కందారపు మురళి ప్రకటించారు.

30వ తేదీ నుంచి ఎమర్జెన్సీ విధులు మినహా మిగిలిన అన్ని రకాల విధులను కార్మికులు బహిష్కరించి సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. ఈ పరిస్థితికి తాము కారణము కాదని యాజమాన్యనిర్లక్ష్యమేనని గుర్తు చేశారు. సమ్మె పరిస్థితులు తలెత్తకుండా, యాజమాన్యం స్విమ్స్ ఆసుపత్రికి అప్రతిష్ట రాకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకొని కార్మిక సమస్యలను పరిష్కరించాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, కార్యనిర్వాహక అధ్యక్షులు కే. వేణుగోపాల్, యూనియన్ నేతలు వేలు, గోపి, జనార్ధన్, సుబ్రహ్మణ్యం, వెంకటేష్ లతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

---

## తులసి రెడ్డికి నివాళులు అర్పించిన వైసిపి మహిళ నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి



పూతలపట్టు జూన్25 (మనం న్యూస్): మండల కేంద్రమైన పూతలపట్టు పల్లి వీధి నందు తొలిసి రెడ్డి కుటుంబాన్ని బుధవారం వైసిపి మహిళ నాయకురాలు గౌహతి సుబ్బారెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు ఆమెతోపాటు జీబురాజేంద్ర ఆది అమ్మ సత్య మాధవ తదితరులు గ్రామాలు చెందిన కొంతమంది ఆమెతోపాటు ఉన్నారు

## మామిడి ఫ్యాక్టరీని సందర్శించిన పూతలపట్టు ఎమ్మెల్యే కలిగిరి మురళి మోహన్



పూతలపట్టు జూన్25 (మనం న్యూస్): పూతలపట్టు మండలంలోని పి కొత్తకోట సమీపంలో ఉన్న కూల్ బ్యాచ్ జ్యూస్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని బుధవారం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ సందర్శించారు మామిడి కొనుగోలు ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ చర్యలను పరిశీలించారు ఫ్యాక్టరీ యాజమాన్యం క్రమ పద్ధతిలో రైతుల నుంచి మామిడికాయలు కొనుగోలు చేయాలని వారికి సూచించారు సబ్సిడీ లాంటి ప్రభుత్వ సహాయం అందుబాటులో ఉందని రైతులకు హామీ ఇచ్చారు ఆయన పాటు తాసిల్దార్ రమేష్ బాబు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ దొరబాబు చౌదరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సూపర్వైజర్లు



పూతలపట్టు జూన్ 25 (మనం న్యూస్): మండల కేంద్రమైన పూతలపట్టు అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం గంగాధర్ నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్లు వసంత వనజ సందర్శించారు ఏ సందర్భంగా చిన్న పిల్లలు బరువు ఎత్తుకు సంబంధించిన వాటిని కొలిచి పిల్లల తల్లిదండ్రులకు తగిన సూచనలు ఇచ్చారు పిల్లలకు తల్లిపాలు శ్రేయస్సు కరం అంటూ పిల్లల తల్లులకు పలు సూచనలు ఇచ్చారు అనంతరం అమ్మేపల్లి బత్తులవారిపల్లి పూతలపట్టు అంగన్వాడీ కేంద్రం సందర్శించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుహాసిని పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కాణిపాకంలో దేవస్థానం ఈవోకి, సిబ్బంది కి మట్టి గణపతి లను అందజేసిన వినాయక భక్తుడు కుమార స్వామి



చిత్తూరు జిల్లా కాణిపాకం మనం న్యూస్ జూన్ 25: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకంశ్రీ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణధికారి కార్యాలయం నందు బుధవారం దేవస్థానం ఈవో పెంచల కిషోర్ చేతుల మీదుగా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కుమార స్వామి అనే భక్తుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో 60 వేల మట్టి గణపతి లను అందజేయ నున్నట్లు తెలిపారు. మొదటిగా కాణిపాకంలో దేవస్థానం ఈవో కి, సిబ్బందికి, అర్చకులు వేద పండితులు అందజేశారు.

## కాణిపాక వరసిద్ధి వినాయక సేవలో ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్



చిత్తూరు జిల్లా/కాణిపాకం, మనం న్యూస్ జూన్ 25 : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం వినాయక స్వామి వారిని బుధవారం దర్శించుకున్న ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు.వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ అందజేశారు. ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్ ను తన అభిమానులు పలువురు కలుసుకున్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు.. సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య



రేణిగుంట జూన్ 25 మనం న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటయ్య తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిల్వ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగు, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు , వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విద్యను అభ్యసించాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని,వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవకాశం కలిగి ఉండాలని సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. తదనంతరం టీ. బీ .సూపర్వైజర్ సుమ శ్రీ.టీ. బీ. వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వారం రోజులపాటు దగ్గుతూ ఉండడం తో పాటు గళ్ళ రంగు మారితే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గళ్ళ పరీక్ష చేసుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు పాటు చికిత్స తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు రాఘవేంద్ర, , ప్రిన్సిపల్ హరిబాబు, ఉపాధ్యాయులు మోహన్ బాబు, ఉమాదేవి, చంద్రయ్య, శ్రీనివాసులు ఏఎన్ఎం లక్ష్మి దేవి, పాల్గొన్నారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు గడువు 30వ తేదీ వరకు పొడిగింపు




చౌడేపల్లి జూన్ 25 మనం న్యూస్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ పాలిటెక్నిక్ పుంగనూరు నందు ఉన్న కళాశాలలో అడ్మిషన్ల కొరకు డిప్లమా కోర్సులకు ఆన్లైన్ పద్ధతిలో విశ్వవిద్యాలయం వారు దరఖాస్తులను మే 28వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యు వెంకటేశ్వర్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మరియు ఇంటర్ ఫైల్ అయిన విద్యార్థులు డిప్లమాలో ప్రవేశం కొరకు అర్హులు, కోర్స్ కాల వ్యవధి రెండు సంవత్సరములు మరిన్ని వివరాలకు www.angrau.ac.in లేదా 9493 253151, 90 10402068. సంప్రదించాలని తెలియజేశారు.

## కొద్దిపాటి వర్షానికి జలమయం అవుతున్న రహదారులు



పుంగనూరు జూన్ 25 మనం న్యూస్: కొద్దిపాటి వర్షం పడితేనే పుంగనూరు రోడ్లన్నీ జలమయం అవుతూ ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నాయి పట్టణంలో బుధవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వర్షం కురిసింది వర్షం కారణంగా రామసముద్రం రోడ్డు ఈద్గా సమీపంలో రోడ్డుపై చేరిన వర్షపు నీరు రోడ్డుపై చేరడంతో వాహన రాకపోకలకు ఆటంకం కలిగింది. తేలికపాటి వర్షానికే రోడ్లపై చేరుతున్న వర్షపునీరు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి రోడ్లపై వర్షపు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



తొట్టంబేడు మండలం తాటి పర్తి పంచాయతీ కల్లి పూడి గ్రామంలో ఎవరైనా మనిషి చనిపోతే స్మశానానికి దారి లేక పంట పొలాలో నడుచుకుంటూ మృతదేహాన్ని తీసుకుపోతున్న దుస్థితి ... అంతే కాదండోయ్ అక్కడ నుంచి తప్పించుకుని ఇ క్కడ వచ్చేసరికి తెలుగం కాలవ సన్నగా ఉన్న బ్రిడ్జి లోపల చనిపోయిన మృతదేహాన్ని ఎలా తీసుకొస్తున్న దృశ్యం.. స్మశానానికి దారి లేక గ్రామస్తుల పడుతున్న ఇబ్బందులు చూశారా చూడండి... ?? ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి స్మశానానికి దారి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు....??

## రైతు సేవా కేంద్రం వద్ద సబ్సిడీ వేరు శేనగలు పంపిణీ కార్యక్రమంలో చెక్కు నత్తం మణి




కుప్పం జూన్25 మనం న్యూస్: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద సబ్సిడీ వేరుశెనగ విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం రైతుల పొలంలో వేరుశెనగ పంటలను పరిశీలించి తగు సూచనలు చేసిన మండల వ్యవసాయ అధికారి పయాజ్ భాష, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, సర్పంచ్ పెరుమాల్,నాయకులు కనకరాజు, బీరప్ప,నాగరాజు, రమేష్, బాలు, వెంకటాచలం,మాదేశ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ జయసుధ, తదితరులు పాల్గొన్నారు

## ఎర్ర మట్టిని దోచేస్తున్నారు



తొట్టంబేడు..మండలంలోని పొయ్య పంచాయితీ పరిధిలో ఉన్న కొక్కరాయ గుంట నుండి రాత్రి పగలు తేడా లేకుండా ఎర్ర మట్టిని దోచేస్తున్నారు.పొయ్య పంచాయతీ లోని దళితులను భయభ్రాంతులకు గురిచేస్త.. రాత్రి పూట కంటిమీద కునుకు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని దళితులు ఆవేదన చెందుతున్నారు.ఈ మట్టి తొలకం పై అధికారులు కన్నెత్తి చూడకపోవడం తో పలు విమర్శలకు తావిస్తుంది. యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రజా రంజక పాలనలో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిస్తుంగా .. ఇలాంటి అక్రమార్కుల వల్ల ఎమ్మెల్యేకి చెడ్డ పేరు తెచ్చేలా ఉంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి మట్టి అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

## కనుమ పచార్ల పల్లి లో విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ కార్యక్రమంలో చెక్కునత్తం మణి



కుప్పం జూన్25 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి చెక్కునత్తం పంచాయతీ కనమపచార్లపల్లి ఎంపీపీ పాఠశాల లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి వర్యులు లోకేష్ గారి ఆశీస్సులతో విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లితండ్రులు ప్రభుత్వం కి ధన్యవాదములు తెలియచేసి తల్లికి వందనం పథకం మా జీవితాల్లో వెలుగులు నింపింది.. జీవితాంతం ఋణపడి ఉంటామని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, పోస్టుమాన్ తిమ్మప్ప, దేవేంద్ర, శరవణ, వెంకటేష్ పాల్గొన్నారు

# అన్ని శాఖల సమన్వయంతోనే రాష్ట్ర ఆదాయం పెంపు సాధ్యం

**పన్నుల పరిధిలోకి రాకుండా తప్పించుకునే వారిని పన్నుల పరిధిలోకి తీసుకురావడానికి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**





రాయచోటి, జూన్ 25 మనం న్యూస్:అన్ని శాఖల సమన్వయంతోనే రాష్ట్ర ఆదాయం పెంపు సాధ్యమని పన్నుల పరిధిలోకి రాకుండా తప్పించుకునే వారిని పన్నుల పరిధిలోకి తీసుకురావడానికి అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారుబుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర జీఎస్టి ఆదాయంపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ జీఎస్టీ అధికారి జిల్లా పంచాయతీ శాఖ మునిసిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లు ఆడిట్ శాఖ తదితర శాఖల వారు జీఎస్టి ఆదాయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలను చేశారుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమయ్యే ఆదాయాన్ని పన్నుల ద్వారా సమీకరిస్తుందన్నారు రాష్ట్ర జీఎస్టి ఆదాయాన్ని పెంచడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు జీఎస్టి శాఖ వారికి అవసరమైన వివరాలను ఇతర శాఖల అధికారులు చట్టపరిధికి లోబడి ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మదనపల్లి మరియు రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘా స్వరూప్ నైడియా దేవి రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ జిల్లా జీఎస్టి శాఖ అధికారులు మరియు సిబ్బంది వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పర్యటించిన చెప్కో అడ్వైజరీ కమిటీ బృందం


**మురుగునీటి శుద్ధి విధానాన్ని ప్రశంసించిన బృంద సభ్యులు.**




తిరుపతి నగరంలో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు డిల్లీ నుండి తిరుపతికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రజారోగ్య , పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ (చెప్కో) అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అమృత్ లో భాగంగా యుజిడి నెట్వర్క్ ప్రధాన పైప్ లైన్ మెయిన్ లైన్ సమస్యలను పరిష్కరించేందుకు ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ అండ్ అమృత్ లోని చెప్కో విభాగం అడ్వైజరీ కమిటీ సభ్యులైన చౌరాసియా, అమిత్ లు తిరుపతికి చేరుకున్నారు. బుధవారం ఉదయం భూగర్భ డ్రైనేజి యుజిడి నెట్వర్క్ ప్రదాన సమస్యగా ఉన్న రేణిగుంట రోడ్డులో భూమిలోకి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధాన పైప్ లైన్ చాలా కాలం క్రితం ఏర్పాటు చేశారని, ప్రధానంగా ఉన్న సమస్యలను, తదితర విషయాలను కమిషనర్ అడ్వైజరీ కమిటీ బృందానికి వివరించారు. అనంతరం సభ్యులు నెట్వర్క్ ప్రాబ్లం ఉన్న అన్ని ప్రాంతాల్లో పరిశీలించి సమస్య పరిష్కారం కొరకు చేయాల్సిన ఏర్పాట్లపై నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. అలాగే తూకివాకం వద్ద నున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. నగరం నుండి మురుగునీరు వస్తున్న విధానం, శుద్ధి చేయడం, పరీక్షలు చేసిన అనంతరం నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మురుగునీటి శుద్ధి విధానాన్నిఇంజినీరింగ్ అధికారులు వివరించారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని రెండు విధాలుగా వినియోగిస్తామని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని కొంత భాగం ల్యాంకో ఫాక్టరీ కి, కొంత నీటిని చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రైతులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. మురుగునీటి శుద్ధి విధానం బాగుందని ఈ మొత్తం విధానాన్ని డాక్యుమెంట్ రూపంలో రూపొందించాలని అధికారులకు సూచించారు. అడ్వైజరీ కమిటీ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, ఏ.ఈ. శిల్ప, మస్తాన్, తదితరులు ఉన్నారు.

**కమ్మపల్లె నుంచి చిన్నర్సుపల్లె వరకు కొత్త రోడ్డు నిర్మాణానికి పరిశీలన**

# రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జూన్ 25 మనం న్యూస్:చిన్నమండెం మండలం, కమ్మపల్లె నుంచి చిన్నర్సుపల్లె వరకు నూతన రోడ్డు నిర్మించేందుకు బుధవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరిశీలన చేశారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూచిన్నమండెం మండలం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాయచోటి నియోజకవర్గంలోనిరాయచోటి సంబేపల్లి గాలివీడు లక్కిరెడ్డిపల్లె రామాపురం చిన్నమండెం ఈ ఆరు మండలాలలో సిమెంట్ రోడ్లు నిర్మించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఏ ఈ ఓ కు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

**ఉద్యోగులకు దర్శనం, రూమ్ లు, లడ్డు, వడ ప్రసాదాలలో మరింత ప్రాధాన్యత కల్పించాలి.**



తిరుపతి జూన్ 25 మనం న్యూస్ : టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి కి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీరల కిరణ్ ఆధ్వర్యంలో ఉద్యోగులకు దర్శనం, రూమ్ లు, లడ్డు, వడ ప్రసాదాలలో మరింత ప్రాధాన్యత కల్పించాలని టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి కు వినతి పత్రాన్ని అందజేసి తమ సమస్యలను తెలిపామన్నారు. బుధవారం తిరుమల అన్నమయ్య భవన్ నందు టీటీడీ అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి అధ్యక్షతన, సి వి మరియు ఎస్ ఓ మురళి కృష్ణ , డిప్యూటీ ఈవో టెంపుల్, డిప్యూటీ ఈవో రిసెప్షన్, డిప్యూటీ ఈవో వెల్ఫేర్, వీజీవో, తిరుపతి సమక్షంలో టీటీడీ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పై చర్చించడం జరిగింది. ఈ చర్చలో భాగంగా ఉద్యోగులకు రెఫెరల్ లెటర్ పై నెలకు 10 రూ,, 300/- దర్శనం టిక్కెట్లు ఇవ్వాలని, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి మొదలైన పర్వదినాలలో ఉద్యోగుల రెఫెరల్ లెటర్ పై 10 మందికి దర్శనం టికెట్ల పై స్టాండింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, రోజు ఉద్యోగుల రెఫెరల్ లెటర్ పై ఇస్తున్న 200 రూమ్ లను 400 రూమ్ లుగా పెంచాలని, ఉద్యోగులకు సంబంధించిన దర్శనం, రూమ్ లు, లడ్డు, వడ ప్రసాదాలను ఒకే చోట మంజూరు చేసే విధంగా తిరుమలలో ఎంప్లాయిస్ కౌంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. పై సమస్యలపై సానుకూలంగా స్పందించిన అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలియచేస్తున్నాము. ఈ సమావేశంలో తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, కోశాధికారి గుంటూరు రేఖ, కొప్పర్తి శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంకీపురం పవన్, సభ్యులు ఈశ్వర్ నాయక్, ఉమా, గుణ మరియు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కూడా ఏఐ సేవలు గూగుల్ వైస్ ప్రెసిడెంట్ తోట చందుతో ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి, జూన్ 25 మనం న్యూస్: శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి కూడా ఏఐ టెక్నాలజీ ద్వారా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గూగుల్ వైస్ ప్రెసిడెంట్ తోట చందు ను కోరారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన ఆయన్ను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం గురించి ఆయనకి వివరించారు. ఇక్కడ భక్తుల తాకిడి, రాహుకేతు పూజలు తదితర వాటి గురించి ఆయనతో కలిసి చర్చించారు. ఆలయంలో రాహుకేతు పూజలు చేసుకొన్న తరువాత తోట చందుతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కలియుగ ప్రత్యక్ష దైవం వెంకన్న స్వామి దర్శన భాగ్యం కోసం భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా తిరుమల తిరుపతి దేవస్థానం ఏఐ టెక్నాలజీ వినియోగించేందుకు చర్యలు ప్రారంభించింది. కొన్ని నెలల క్రితం టిటిడి ఈవో శ్యామలారావు ఇతర అధికారులు ఈ మెషిన్ ట్రయల్ సైతం చెక్ చేశారు. దీన్ని వారం రోజుల పాటు ప్రయోగాత్మకంగా అమలు సైతం చేశారు. ఈ ప్రక్రియ విజయవంతం అయితే త్వరలో దీనికి ఆమోదం తెలపనున్నారు. తిరుమలలోని కంపార్ట్మెంట్లు, ప్రవేశం, బయటకు వచ్చే మార్గాల మధ్య ఏఐ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. క్యూలైన్లలో రద్దీని తగ్గించి, భక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనం కల్పించాలనేది టీటీడీ లక్ష్యం. క్యూలైన్లలోకి వచ్చే భక్తుల వివరాలను ఏఐ కెమెరాలు సేకరిస్తాయి.. సర్వదర్శనం, స్లాటెడ్ దర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం చేసుకునే భక్తుల వివరాలను లెక్కిస్తారు. అలాగే అదనంగా క్యూలైన్లలో కలిసే వారిని కూడా గుర్తిస్తారు.. దీని ద్వారా దర్శనానికి పట్టే సమయం కచ్చితంగా తెలుస్తుంది. గంట కంటే తక్కువ సమయంలోనే దర్శనం పూర్తవుతుంది. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఇదే టెక్నాలజీ గురించి ఆయనతో మాట్లాడారు. ఆలయంలో భక్తులు ఎదుర్కొనే ఏ సమస్యలను అయినా ఏఐతో పరిష్కారం అవుతాయని ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే కి తెలియచేసారు. తిరుమలలో కంటే ముందుగానే శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ టెక్నాలజీ ప్రవేశ పెట్టమని తోట చందు ను ఎమ్మెల్యే బొజ్జల కోరాడంతో ఆయన ఏఐ ప్రవేశ పెట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీంతో శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతు సమయంలో రద్దీ నివారించటం, అధిక సంఖ్యలో భక్తులు వస్తే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన దర్శనం అయ్యే అవకాశం ఉంటుంది.

# ప్రజల కోసం అందుబాటులో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్.**



రాయచోటి జూన్ 26 మనం న్యూస్:రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ ప్రాంగణంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు నిర్వహించిన ప్రజా దర్బార్లో వందలాది మంది ప్రజలు హాజరై తమ సమస్యలు మంత్రి గారికి వివరించారు ఉదయం నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విన్న మంత్రి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను తక్షణమే ఆదేశించారు ప్రతి ఒక్క సమస్యను పరిశీలిస్తూ వాటికి తక్షణ పరిష్కారాలు సూచించిన మంత్రి గారి చొరవ ప్రజల్లో విశ్వాసం నింపింది ప్రజల మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి సేవా దృక్పథం ప్రజల్లో హర్షాతిరేకాన్ని కలిగించింది.

# ప్రజల భద్రత దృశ్య విస్తృతంగా కార్డెన్ ,సెర్చ్ తనిఖీలు



రామసముద్రం, జూన్ 25 మనం న్యూస్: నేరాల నియంత్రణకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని శ్రీరాములపల్లె, ఎర్రబోయినపల్లి గ్రామాల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ చేపట్టారు.శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించే దిశగా ప్రజలకు మేమున్నాము అనే భరోసా ఇచ్చేందుకు, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు , బుధవారం మండలంలోని శ్రీరాములపల్లె, ఎర్రబోయిన పల్లె లో మదనపల్లి డిఎస్పీ మహేంద్ర సూచనలతో మదనపల్లి రూరల్ సీఐ ఏ.సత్యనారాయణ పర్యవేక్షణలో, రామసముద్రం యస్ఐ రమేష్ బాబు, నిమ్మనపల్లి యస్ఐ తిప్పేస్వామి, ముదివేడు యస్ఐ దిలీప్ కుమార్, మదనపల్లి 1 వ పట్టణ యస్ఐలు శివకుమార్, చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది, హెూంగార్డులతో కలిసి కార్డన్ %ు% సెర్చ్ నిర్వహించడం జరిగింది. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేయడంజరిగింది. అక్రమ మద్యం, గంజాయి, ఇతర మత్తు పధార్ధాల విక్రయాలు మరియు వినియోగంపై, అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగింది. సరైన పత్రాలు లేని 4 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి రోజూ అన్నీ ముఖ్య ప్రదేశాలలో కార్డన్ %ు% సెర్చ్, ఆకస్మిక తనిఖీలు, వాహన తనిఖీలు, డ్రంక్ %ు% డ్రైవ్ కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుంది.మండల వ్యాప్తంగా ఎటువంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా, అసత్య ప్రచారాలు నియంత్రించేలా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నేరాలు, ఘర్షణలు నియంత్రణకు పూర్తిస్థాయిలో అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ సత్యనారాయణ తె లి య ు జే శా ర ు . ఏ ద్ై నా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే 100/112 నెంబర్లకు గానీ, లేదా మీ స్థానిక పోలీసు స్టేషన్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.గొడవలు అల్లర్ల జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని సిఐ సత్యనారాయణ తెలిపారు.

---

## ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటమే స్ఫూర్తితో

# నేటి అప్రకటిత ఏమర్జెన్సీని ఎదిరించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు**

మదనపల్లె, జూన్ 25,మనం న్యూస్: జూన్ 25 నాటికి సరిగ్గా 50 సంవత్సరాల క్రితం దేశంలో ఎమర్జన్సీ ప్రకటించబడిందని, అర్ధరాత్రి దేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒక లక్ష పదమూడు వేల మందిని ప్రభుత్వం అరెస్టు చేసినట్లు పత్రికల్లో వార్తలొచ్చాయని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. ఆనాడు కార్మిక ఉద్యమాలు, కమ్యూనిస్టులు, నికరంగా నిలబడి ఎమర్జెన్సీని ఎదిరించి పోరాడిన తీరుతో ఎమర్జెన్సీ ఎత్తేయక తప్పలేదని అన్నారు. ఎమర్జెన్సీ రాజ్యాంగంపై నల్లని మచ్చ, రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో తాము ముందున్నట్లుగా నరేంద్ర మోడీ ప్రకటించాడం హాస్యాస్పదం అన్నారు. జాతీయోద్యమంలో ఏ రకమైన పాత్ర లేని ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు చరిత్రను తిరగ రాసే ప్రయత్నాలను చేస్తున్నారని, అదే విధంగా ఎమర్జెన్సీలో తమ పాత్రను తిరగరాయడానికి ప్రయత్నించడంలో భాగమే మోడీ చిలుకపలుకులు అన్నారు. యాభయ్యేళ్ళ అనంతరం ఎమర్జెన్సీ చీకటి పాలన గుర్తు చేసుకుంటే, అంతకంటే మరింత ప్రమాదకరమైన పరిస్థితి నేడు కార్పొరేట్ మతోన్మాద బీజేపీ పాలనలో ప్రజలు నిర్భందాన్ని చవిచూడవల్సి వస్తోందని వివరించారు. బ్రిటీష్ పాలనలో రాజద్రోహ నేరం కింద మూడేళ్ళ కంటే ఎక్కువ కాలం విచారణ లేకుండా నిర్బంధించడానికి వీలు లేదు, కానీ నేడు బిజెపి పాలనలో పదేళ్ళకు పైగా విచారణ లేకుండా నిర్బంధించే పరిస్థితి దాపురించిందని అన్నారు. మత విద్వేషాన్ని రెచ్చగొట్టి దేశ సమెఖ్యత విశ్వాసాన్ని దెబ్బ తీస్తోందని వివరించారు. గో సంరక్షణ పేరుతో ఆర్ఎస్ఎస్ మూక దాడులు పేట్రేగి పోతున్నాయి. ప్రెసిడెన్సియల్ రిఫరెన్స్ పేరుతో సుప్రీంకోర్టు స్వతంత్రతను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.



రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు వున్నా రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చకూడదని రాజ్యాంగం పేర్కొన్నదని, బీజేపీ పాలకులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1926 బ్రిటీషు కాలంలో పోరాడి సాధించుకున్న సంఘం పెట్టుకోవడం, యజమానితో బేరసారాలు ఆడటం, ఆఖరికి సమ్మెకు సిద్ధం కావటం అనే కార్మికుల చట్టాలను, లేబర్ కోడ్‌ల పేరుతో అత్యంత నిరంకుశంగా రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశం అన్న భావననే విషపూరితం చేసి, హిందుత్వను చొప్పిస్తున్నది. దళితులు, గిరిజనులు మనువాద భావజాలం కింద నలిగిపోతున్నారని వివరించారు. మతోన్మాద బిజెపి దుష్ట పాలనను తిప్పికొట్టడమే 50 యేళ్ల ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం మనకిచ్చే స్ఫూర్తి అని అన్నారు.

---

# రాయచోటి పట్టణంలో యాంటీ డ్రగ్ అబ్యూస్ ర్యాలీ..

**ట్రాపిక్ మళ్లింపు. వాహనదారులు మరియూ ప్రజలు సహకరించాలని, జిల్లా ఎస్పీవి.విద్యాసాగర్ నాయుడు ప్రకటన**

రాయచోటి, జూన్ 26, మనం న్యూస్: అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రేపు రాయచోటి పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, ఇది సమాజంలో మాదకద్రవ్యాల నివారణకు, వాటి నుంచి యువతను దూరంగా ఉంచడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన సామాజిక చొరవతో ప్రజల్లో చైతన్యం నింపేలా, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు, ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ర్యాలీ నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు విధించినట్లు, వాహనదారులు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన, క్రీడలు, రవాణా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , జిల్లా కలెక్టర్ శ్రీధర్. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పాల్గొంటారు.ట్రాఫిక్ మళ్లింపు వివరాలు ఇలా ఉన్నాయి.. ట్రాఫిక్ మళ్లింపు ఆంక్షలు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 పీఎం వరకు అమలులో ఉంటాయి.



ఆర్టీసీ బస్సులు రాయచోటి పట్టణంలోకి ప్రవేశించాలన్నా.. రాయచోటి పట్టణం నుండి బయటకు వెళ్ళిపోవాలన్నా గాలివీడు రింగ్ రోడ్డు మీదుగా వెళ్ళాలి. రింగురోడ్డులో ప్రయాణం చేస్తున్న వాహనదారులకు ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలు లేవు.

రాయచోటి పట్టణంలోని ప్రధాన రహదారులైన కడప రింగ్ రోడ్డు నుండి, చిత్తూరు రింగ్ రోడ్డు వరకూ, మరియు మదనపల్లి రింగురోడ్డు వరకూ, రాయచోటి పట్టణంలోకి ఎటువంటి వాహనాలకు ప్రవేశం లేదు. కావున అందరూ సహకరించగలరు.


---

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి

# సీనియర్ నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం చేరిక..

కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి తదితర నేతలు...

రాయచోటి, జూన్ 25,మనం న్యూస్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, రాజంపేట టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి, జెడ్పీ మాజీ చైర్మన్ సుగవాసి సుబ్రమణ్యం బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో సుబ్రమణ్యానికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సతీష్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, పుంగనూరు నేత శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ తరఫున సుగవాసి సుబ్రమణ్యం కు సముచిత గుర్తింపు, స్థానం లభిస్తుందని నేతలు భరోసా ఇచ్చారు. వైఎస్ఆర్ సిపి సీనియర్ నేతలు మాట్లాడుతూ...

"వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే సామాన్యుని పార్టీ. కుల, మత, ప్రాంత వివక్షలకు అతీతంగా అన్ని వర్గాలను గౌరవించే పార్టీ. ఇందులో సీనియర్ నేతలకు గౌరవం ఉంటుంది, అభివృద్ధికి అవకాశాలు ఉంటాయి" అని తెలిపారు. సుబ్రమణ్యం లాంటి నేతల చేరికతో పార్టీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. సుగవాసి సుబ్రమణ్యం మాట్లాడుతూ

రాష్ట్రంలో ప్రజల పక్షాన పోరాడుతున్న వైఎస్ జగన్ గారి నేతృత్వంపై నాకు విశ్వాసం ఉంది. ప్రజల కోసం పనిచేసేలా, పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తాను. నాకు ఇక్కడ గౌరవం, అవకాశాలు ఉంటాయని నమ్మకం ఉంది" అని అన్నారు.

---

## మామిడి ధర పతనానికి

# గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణం

**తోట్టం బేడు మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ జయచంద్ర నాయుడు .**

తోట్టం బేడు, జూన్ 25,మనం న్యూస్: ఏపీలోని మామిడి రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన విధానాలతో ఫ్యాక్టరీలు నష్టపోయాయి కొన్నిచోట్ల నిర్వహణ భారంతో ఫ్యాక్టరీలు మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడిందిని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జయచంద్ర నాయుడు. పేర్కొన్నారు. వైసిపీ విధానాలతో ఈ ఏడాది రైతులకు న్యాయమైన ధర ఇవ్వలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. రైతులకు ఆదుకునే ప్రయత్నాలు మొదలు పెట్టిందని ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కిలో తోతాపూరి మామిడి కి 12 రూపాయలు గిట్టుబాటు ధర కల్పిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రకటన చేశారన్నారు.అందులో ఎనిమిది రూపాయలు జ్యూస్ ఫ్యాక్టరీలు చెల్లించే విధంగా నాలుగు రూపాయలకు ప్రభుత్వం చెల్లించే విధంగా తెలిపారు..ప్రభుత్వం నాలుగు రూపాయలు భరించేందుకు ముందుకు వచ్చిన జ్యూస్ ఫ్యాక్టరీలు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది రూపాయలు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో తీవ్రంగా నష్టపోయామని ఫ్యాక్టరీ యాజమాన్యం అంటోందని దీంతో చాలాచోట్ల ఎనిమిది రూపాయలు ఇచ్చేందుకు ఫ్యాక్టరీలు ముందుకు రావడం లేదన్నారు.అయితే ప్రభుత్వం మాత్రం రైతులను ఆదుకునే ఫ్యాక్టరీ యజమాలను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగా ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి మామిడి ఏపీ ఫ్యాక్టరీలకు తరలించేందుకు నిషేధం విధించారని తెలిపారు.అలాగే పలుసార్లు మామిడి గుజ్జు పరిశ్రమతో జిల్లా కలెక్టర్లు సంప్రదింపులు జరుపుతున్నారని తద్వారా రైతులు నష్టపోకుండా ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.ఇప్పటికే చాలా చోట్ల రైతులు ఫ్యాక్టరీలకు మామిడి తరలించారు.. అందులో నాణ్యమైన మామిడి ప్రభుత్వం చెప్పిన రేటు ఇచ్చేందుకు కొన్ని ఫ్యాక్టరీలు ముందుకు కూడా వస్తున్నాయన్నారు. మామిడి సీజన్ ఉండడంతో రైతులకు ఊరట కల్పించే ప్రయత్నం ప్రభుత్వం కొనసాగిస్తోంది ఇందులో భాగంగా ఫ్యాక్టరీలలో ప్రభుత్వ సిబ్బందితో కమిటీలు కూడా వేశారని ఆయన తెలిపారు. మామిడి లోడ్లకు టోకెన్లు సిస్టం అమలు చేస్తున్నారని వాడపల్లి జయచంద్ర నాయుడు తెలిపారు.



---



## జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎమ్ చంద్రశేఖర్ కి ఘనసన్మానము

**చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి. చౌదరి మరియు సభ్యులు**

తిరుపతి జూన్ 25 మనం న్యూస్ : .తిరుపతి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నూతనంగా నియమించబడిన జి. చంద్రశేఖర్ ని తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి. చౌదరి మరియు సభ్యులు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన చాంబర్లో కలిసి సన్మానించారు. ఈ సంధర్భముగా జిల్లాలోని పరిశ్రమల అభివృద్ధికి తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారు సహాయ సహాకారాలను అందిస్తామని తెలియజేసారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయము మేరకు ప్రతి కుటుంబము నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు ముఖ్యముగా ఏం ఎస్ ఎం ఇ ల అభివృద్ధికి కావలసినటువంటి సహాయ సహకారలు అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె. రఘురామి రెడ్డి, పి. మధుసూదన్ రావు, హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వైష్ణవి దేవి ఆలయంలో వారాహి దేవి నవరాత్రులు




చౌడేపల్లి జూన్ 25 మనం న్యూస్: మండలంలోని పుదీపట్ల లోగల స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో ఈనెల 26 నుంచి జూలై 4 వరకు వారాహి దేవి నవరాత్రులు జరుగుతాయని ఆలయ నిర్మాణకర్త ప్రధాన అర్చకురాలు శ్రావణి వినోద్ కుమార్ రెడ్డి లు తెలిపారు బుధవారం ఆలయంలో వారు మాట్లాడుతూ ఆషాడ శుక్ల పాడ్యమి ఉదయం నుంచి ఈ కార్యక్రమం ఆలయంలో మొదలవుతుందన్నారు నవరాత్రులు సందర్భంగా ప్రతిరోజు ఉదయం మొదలుకొని రాత్రి వరకు అమ్మవారి దర్శన భాగ్యం ఉంటుందని అంతేకాకుండా ప్రత్యేక అభిషేకము మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగము ఉంటుందన్నారు భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## దివ్యాంగులచే విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు వితరణ






బంగారుపాళ్యం జూన్ 25. మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు వాసాల శివకుమార్ ఆధ్వర్యంలో దివ్యాంగుల శాఖ ఏడి వినోద్ ని పీడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మురళి, చిత్తూరు జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు వాసాల శివకుమార్ బుధవారం కలిశారు. చిత్తూ రు నందు విభిన్న ప్రతిభావంతుల హాస్టల్ నందు చదువుకుంటున్న విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు ఇవ్వడం జరిగినది. దివ్యాంగుల శాఖ ఏడి వినోద్ దివ్యాంగులకు అవసరమయ్యే సహాయ పరికరాలు తెప్పించడంలో గాని, ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలు ఇప్పించడంలో గాని తన వంతు కృషి చేస్తానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పిడబ్ల్యుడి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. మురళి, చిత్తూరు జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడు వాసాల శివకుమార్, పిడబ్ల్యుడి ఫెడరేషన్ సెక్రటరీ యాదమరి చిట్టిబాబు, విజయపురం మండలం అధ్యక్షుడు మణిరాజు పాల్గొనడం జరిగింది.

## వయోవృద్ధులకు వికలాంగులకు ఇంటివద్దుకే నిత్యవసర సరుకులు

**ఎమ్మార్వో శివకుమార్.**



పీలేరు జూన్ 25 మనం న్యూస్:పీలేరు మండలమునందు 65 సంవత్సరములు పూర్తి అయిన వయోవృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వము వారు ఇంటి వద్దకే నిత్యవసర సరుకులు చౌక దుకాణ డీలర్లు ద్వారా జూలై నెల సరుకులు 26-06-2025 నుండి 30-06-2025 లోపు పంపిణీ చేయుటకు నిర్ణయించడమైనదని ఈ విషయమై సంబంధిత సచివాలయ సిబ్బంది, రేషను డీలర్లతో తహసిల్దార్ శివకుమార్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం సమావేశము నిర్వహించి తగు సూచనలు జారీ చేయడం జరిగింది.ఈ సమావేశంలో సి యస్ డీ టీ విజయ్ కుమార్, చౌకదుకాణ డీలర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రెవిన్యూతో ప్రభుత్వానికి మంచి పేరు తెద్దాం

**కొట్టే శివకుమార్**

**తాహాశీల్దార్ భాగ్యలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన కూటమి శ్రేణులు**

**రెవిన్యూ సమస్యలను తమ దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తా: తాహాశీల్దార్ భాగ్యలక్ష్మి**



చిన్నగొట్టిగల్లు జూన్ 25 మనం న్యూస్: రెవెన్యూ సమస్యలను పరిష్కరించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొద్దామని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ అన్నారు. బుధవారం క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివ కుమార్ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు తహసీల్దార్ భాగ్యలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలసి, శాలువాలను కప్పి, పుష్ప గుచ్చాలతో స్వాగతం పలికేలా తమ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొట్టే శివకుమార్ మాట్లాడుతూ ప్రజలకున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడానికి కూటమి శ్రేణులుగా తమ వంతు అధికారులకు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. గతంలో ప్రజలు రెవిన్యూ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను, ప్రజలకు సకాలంలో అందేవిధంగా డీలర్ వ్యవస్థ ను పటిష్టం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.తహసీల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్, చిట్టిబాబు నాయుడు, మణికంఠ, వెంకీ, మునిరాజా, మల్లికార్జున ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

